# PRTU - GUNTUR

## క్యాష్‌లెస్ హెల్త్ స్కీమ్ - హెల్త్ కార్డు

ఆం.ప్ర. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల కార్యాచరణ సమితి (జె.ఎ.సి.ఎ.పి.) తో 23 జనవరి 2011న రాష్ట్ర ప్రభుత్వము తో జరిగిన చారిత్రక ఒప్పందములో భాగముగా ప్రస్తుత మెడికల్ రీ-ఇంబర్స్‌మెంట్ విధానము స్థానములో "క్యాష్‌లెస్ హెల్త్‌స్కీం" (హెల్త్ కార్డులు) అమలు పరచటానికి ప్రభుత్వము సూత్రప్రాయముగా అంగీకరించినది. ఈ ఒప్పందము కు కొనసాగింపుగా ఈ పథకమును అమలు పరచటానికి ఏర్పాటు చేసిన కమిటీ ఒక "డ్రాఫ్టు స్కీం (చిత్తు ప్రతి) ని ఉద్యోగసంఘం లకు అందించుట జరిగినది. ఈ ప్రతిపాదనలతో మౌలికమైన వాటిపై ఉద్యోగ సంఘము ఇచ్చే సూచనలు పరిశీలించిన తర్వాత అతి త్వరలో ఈ పథకం ప్రారంభించబడునని ఆశించుటమైనది. పి.ఆర్.టి.యూ కూడా నిర్వహణ కమిటీ లో సభ్యత్వము ఇవ్వబడును.

ఈ స్కీంలోని ముఖ్యాంశాలు

1. ముఖ్యమంత్రి అధ్యక్షులుగా గల "ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్టు" "ఎంప్లాయిస్ & పెన్షనర్స్ హెల్త్‌కేర్ ఫండ్" అనే పేరుతో నడిచే ఈ పథకమును నిర్వహిస్తుంది.
2. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు, పెన్షనర్లు వారిపై ఆధారపడిన తల్లి, తండ్రి, భార్య, భర్త, ఆధారితులైన కొడుకు, కుమార్తె వైధవ్యం లేక విడాకులు పొందిన కుమార్తెలు కూడ అర్హులు.
3. ఈ పథకము ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 13.78 లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ప్రయోజనము పొందగలరు.
4. ఈ పథక ప్రయోజనాలు పొందుటకు గెజిటెడ్ ఆఫీసర్లు (పెన్షనర్లు) రూ. 120/- చొప్పున నాన్ గెజిటెడ్ ఉద్యోగులు (పెన్షనర్లు) రూ. 90/- చొ॥న నెలసరి ప్రిమియము ను కాంట్రిబ్యూషన్ గా జీతాల బిల్లులో మినహాయింపు రూపంలో చెల్లించాలి. భార్య, భర్త ఇద్దరూ ఉద్యోగస్తులైతే ఒక్కరైనా కాంట్రిబ్యూషన్ చెల్లిస్తే సరిపోతుంది. మహిళా ఉద్యోగి ఈ స్కీమ్ లో కాంట్రి బ్యూషన్ చెల్లిస్తేనే ఆమె పై ఆధారపడిన తల్లి / తండ్రి కు ఈ స్కీము వర్తిస్తుంది.
5. "ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్" లో ఒప్పందం కుదుర్చుకున్న 350 పై ఆసుపత్రుల్లో 942 రకాల వ్యాధులకు "ఔట్ పేషెంట్స్ లేక ఇన్‌పేషెంట్స్" గా ఉన్న వారికి చికిత్సలు అందించబడును. ఈ జాబితాలో లేని వ్యాధులకు కూడా ప్రత్యేక అనుమతితో చికిత్స పొందవచ్చును.
6. ఒక ఉద్యోగి / పెన్షనర్ కుటుంబంలోని వైద్యానికి అయ్యే ఖర్చు గరిష్టంగా ఏడాదికి రూ.3 లక్షల వరకు అనుమతిస్తారు. కాని కుటుంబములోని ఒక్కొక్క వ్యక్తికి గరిష్ట పరిమితి రూ. 2 లక్షలు మాత్రమే. ఉద్యోగి ఒక్క రూపాయి కూడా చెల్లించనవసరంలేదు. చికిత్స అనంతరము ఇంటివద్ద దించుటకు అగు ఖర్చు కూడా ఈ మొత్తములో ఉండును.
7. ఈ పథకానికి అయ్యే మొత్తం ఖర్చు ఏడాదికి రూ.350 కోట్లు, దీనిలో 140 కోట్లు ఉద్యోగ వర్గాల నుండి, 210 కోట్లు ప్రభుత్వం సమకూరుస్తుంది.
8. అర్హులైన కుటుంబ సభ్యుల వివరాలతో కూడిన "హెల్త్‌కార్డులను" ప్రతి ఉద్యోగి / పెన్షనర్ కు ఈ ట్రస్టు అందిస్తుంది. ట్రెజరీ పౌరసరఫరాల శాఖల నుండి పొందిన డేటాను ఈ కార్డుల తయారీకి ఉపయోగించుకుంటున్నది.
9. కనీసం 50 పడకలు కలిగి, స్త్రీ, పురుషులకు ప్రత్యేక వార్డులు, అంబులెన్స్, అన్నిరకాల అధునాతన సౌకర్యాలు, ల్యాబ్‌లు కలిగిన ఆసుపత్రులకు మాత్రమే ఈ పథకములో చేర్చుకుంటారు. ఈ ఆసుపత్రులు ప్రతి 2 ఏండ్లకు ఒకసారి ఉచితముగా ఉద్యోగి / పెన్షనర్ కుటుంబ సభ్యులకు హెల్త్ చెకప్ చేయాలి.
10. చికిత్సకు ముందే పేషెంట్ వ్యాధి, వైద్యం ఖర్చు వివరాలను ట్రస్ట్‌కు తెలియచేయాలి. 24గం॥ లలో అనుమతి లభించును.

ఈ పథకములో ఉన్న ముఖ్యమైన లోపము వైద్యఖర్చు గరిష్ట పరిమితి కుటుంబానికి రూ. 3 లక్షలు చేయటం. దీనికి బదులుగా ప్రతి ఉద్యోగికి గరిష్ట పరిమితి రూ.3 లక్షలు చేయాలి. ఉద్యోగ సంఘాల ప్రాతినిధ్యముతో దీనిలో ఉన్న లోపాలను సవరించుకోవలసి యున్నది. కార్పోరేట్ ఆసుపత్రుల బలోపేతం కావడానికి కాక ఉద్యోగుల ఆరోగ్యసంక్షేమ రంగం విస్తృతం కావటానికి ఈ పథకం తోడ్పడాలి. లేకపోతే ఈ పథకం ఒక శాపంగా మారును.

సి.వి.ఎస్.మణి

PRTU